క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని సన్మానిస్తున్న సిబ్బంది

వెంకటాచలం: స్థానిక స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ మాడభూషి సంపత్‌కుమార్, విద్యాత్మక సిబ్బంది శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి, భవన నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు.

బ్యాటరీ ట్రై సైకిల్ వితరణ



కోవూరు : కొడవలూరు మండలం చంద్రశేఖర పురం కమ్మపాళేనికి చెందిన మాల్యాద్రికి ఎస్‌ఏ స్పార్ ట్రస్ట్ ద్వారా బ్యాటరీ ట్రై సైకిల్‌ను శుక్రవారం వితరణ చేశారు. నెల్లూరులోని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో ఆయన కుమారుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి అందజేశారు.

క్రీడా దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తుల్లో విద్యార్థులు

ఇందుకూరుపేట : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న జిల్లా జట్టుకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం సభ్యుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి శుక్రవారం క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. కోవూరులో శుక్రవారం ఈ పోటీలు ప్రారంభం కాగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ విజయానందం, సీఈఓ లవకుమార్, కోచ్ కొండలరావు చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు

మనుబోలు : అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. మనుబోలు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు 'కాకాణి కోసం మేము సిద్ధం' అంటూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వరునికి పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను గుర్తించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయనకు ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, అనమాల ప్రభాకర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, తుపాకుల గిరి పాల్గొన్నారు.

నేత్రపర్వం.. కల్యాణం



పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కల్యాణం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది. ఉభయకర్తలుగా దాసరి జగదీష్–సాహితీ దంపతులు వ్యవహరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.

శంకర.. శుభంకర

హరహర మహాదేవ.. శంభో శంకర నామస్మరణతో శైవక్షేత్రాలు హోరెత్తాయి. మహా శివరాత్రిని పురస్కరించుకుని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆలయాలు శుక్రవారం భక్తులతో కిక్కిరిశాయి. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. తీరప్రాంత గ్రామాల్లో భక్తులు సముద్రస్నానాలు ఆచరించి ఇసుకతో సైకత శివలింగాలను ఏర్పాటు చేసుకుని పూజలు చేశారు. రాత్రి జాగరణ చేసి తమ భక్తిని చాటుకున్నారు.

- శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు
- తీరంలో కోలాహలం



కొడవలూరు: ఉదయకళేశ్వరునికి దీపాలు వెలిగిస్తున్న మహిళలు



పొదలకూరు : ప్రభగిరిపట్నం కైలాసనాథస్వామి



మనుబోలు: ప్రత్యేకాలంకరణలో పార్వతీదేవి

మనుబోలు : మండల పరిధిలోని మనుబోలు, చెర్లోపల్లి, మడమనూరు, పిడూరు, వెంకన్నపాళెం, బద్దెవోలు, పిడూరుపాళెం, కొలనకుదురు తదితర గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారికి కొబ్బరికాయలు, పండ్లు పూలు, సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బద్దెవోలు మార్గంలో కండలేరు ఒడ్డున వెలసిన కామాక్షితాయి సమేత సంగమేశ్వరాలయానికి వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మనుబోలు శివాలయంలో అర్చకుడు సాయిశర్మ, సంగమేశ్వరాలయంలో ఫణీంద్రశర్మ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపించి భక్తులకు దర్శనం చేయించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కామాక్షితాయి సమేత సంగమేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఫణీంద్రశర్మ, మనోజ్‌కుమార్‌శర్మ మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించి ఆనందపారవశ్యులయ్యారు. వీరంపల్లి గ్రామానికి చెందిన జట్టి సురేందర్‌రెడ్డి, పవిత్ర దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. సంగమేశ్వరాలయం వద్ద భక్తుల కోసం మనుబోలు యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పులకించిన కాటేపల్లి తీరం

తోటపల్లిగూడూరు : మండలంలోని కాటేపల్లి శివాలయం, కోడూరు శివాలయం, తోటపల్లిగూడూరులోని ఖరేశ్వరస్వామి ఆలయాల్లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా కాటేపల్లి సముద్రతీరాన వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం కామాక్షితాయి సమేత చంద్రశేఖరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వేడుకగా సాగాయి. వేకువజాము నుంచే జిల్లా నలువైపుల నుంచి భక్తుల తాకిడి మొదలైంది. ఆలయ ఆవరణలో మహిళలు పిండి దీపారాధనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వేల సంఖ్యలో భక్తులు క్యూ కట్టడంతో స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. ఈ సందర్భంగా మండపం సర్పంచ్ కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం నెల్లూరు ఆర్టీసీ–2 డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిచాయి. ఎస్సై జంపానికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు పుణ్యస్నానాలు

మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి భక్తులు ఆలయ ఆవరణలో జాగరణ చేశారు. శనివారం వేకువజాము నుంచి కాటేపల్లి తీరంలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఇందుకు పోలీస్‌శాఖ, ఆలయ కార్యనిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో..

పొదలకూరు : పట్టణంలోని వందల ఏళ్ల చరిత్ర కలిగిన కామాక్షితాయి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు దేవస్థానం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శివాలయం ప్రాంగణంలోనే విఘ్నేశ్వరాలయం, అయ్యప్పస్వామి దేవస్థానం ఉండడంతో భక్తుల తాకిడి అధికమైంది. ప్రధానార్చకుడు పీబీఎస్వీ ప్రసాద్‌స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి జరిగిన నందిసేవకు ఉభయకర్తలుగా పొదలకూరు రైతు సంఘం వారు వ్యవహరించారు.

పీజీపట్నంలో..

చారిత్రక ప్రదేశం ప్రభగిరిపట్నంలోని పార్వతీ సమేత కైలాసనాథస్వామి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు కైలాసనాథస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పార్వతీదేవికి చందనాలంకారం, పూజలు, తీర్థప్రసాద వినియోగం జరిగింది.

చెన్నారెడ్డిపల్లిలో..

చెన్నారెడ్డిపల్లి పంచలింగేశ్వరాలయంలో ఉదయం గణపతిహోమం, సాయంత్రం స్వామి అమ్మవార్లకు కల్యాణం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు తరలివచ్చారు. రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మరుపూరు శివాలయంలో..

మండలంలోని మరుపూరు గ్రామంలో ఉన్న మల్లికార్జునస్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో ప్రమిదలు వెలిగించారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శివనామస్మరణతో పులకింత

ముత్తుకూరు : మండలంలోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శివనామస్మరణతో ఆలయాలు పులకించిపోయాయి. పార్వతీ పరమేశ్వరుల దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. కృష్ణపట్నంలోని సిద్దేశ్వరాలయం, బ్రహ్మదేవిలోని కైలాస నాథేశ్వరాలయం, వల్లూరు, పిడతాపోలూరు, ముత్తుకూరు, పోలంరాజుగుంట గ్రామాల్లోని కైలాసనాగేశ్వరాలయాల్లో ఉదయం నుంచే భక్తుల తాకిడి నెలకొంది. పైనాపురంలోని భోగేశ్వరాలయం, ఈపూరులోని విరూపేశ్వరాలయంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు మొదలుపెట్టారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. భక్తుల జాగరణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఉదయకళేశ్వరుని ఆలయంలో..

కొడవలూరు: మండలంలోని గండవరంలో ఉన్న ఉదయకళేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయపు సూర్య కిరణాలతో ప్రకాశించే ఉదయకళేశ్వరుడిని మహాశివరాత్రి పర్వదినాన దర్శించుకునేందుకు ఉదయం 6 నుంచే భక్తులు ఆలయానికి బారులు తీరారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి ధ్వజ స్తంభానికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు గిన్నెభిక్ష, వెండి నందిసేవ, పూలంగి సేవలు అత్యంత వేడుకగా నిర్వహించారు. ఉదయం రావణ వాహనంపై కొలువుదీరిన ఉదయకళేశ్వరునికి అత్యంత వైభవంగా చప్పర ఉత్సవం నిర్వహించారు. ఆలయ ఈఓ బండి శాంతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, వాసిపల్లి వినయ్‌కుమార్‌రెడ్డి, పేట మధు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోతిరెడ్డిపాళెంలో..

కోవూరు: మండలంలోని పోతిరెడ్డిపాళెంలో పెన్నా తీరాన వెలసిన జలధార పరమేశ్వరునికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. తొలుత స్వామివారికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి విశేష పూలాంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి అభిషేకాలు గావించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎమ్.వెంకటేశ్వరరావు, ఎన్.వెంకటరమణారెడ్డి, జేఎల్ సత్యం, శ్రీధర్‌రెడ్డి, రవినాయుడు, సుధాకర్, జి.భాస్కర్‌రావు, వెంకటరామిరెడ్డి, రాజారావు, ఎం.శ్రీనివాసులు, ఆర్.నరసింహులు, ఏఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

మైపాడు తీరంలో..

ఇందుకూరుపేట : శివరాత్రి సందర్భంగా మండలంలోని మైపాడు తీరంలో భక్తులు సముద్రస్నానాలు ఆచరించారు. అనంతరం తీరంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. రాత్రి స్వామి, అమ్మవార్లకు సముద్రంలో తెప్పోత్సవం నిర్వహించారు. మైపాడు గ్రామంలోని అన్నపూర్ణాంబ సమేత ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు బండారు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ చైర్మన్ కనుపూరు సురేంద్రబాబు, ఈఓ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- గంగపట్నంలోని తారకేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రఘురామశర్మ బృందం ఆధ్వర్యంలో ఉత్సవం చేశారు. కల్యాణోత్సవానికి ఉభయకర్తలుగా కొండూరు దశరథరామిరెడ్డి దంపతులు వ్యవహరించారు. ఉభయదాతలుగా కర్పూరం హైమావతమ్మ కుమారుడు శివకుమార్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమాలను కొండూరు సుధీర్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి పర్యవేక్షించారు. పల్లిపాడు మీనాక్షి సమేత రామేశ్వర వేణుగోపాలస్వామి ఆలయంలో పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిగింది. కొత్తూరులో లలితా మహేశ్వరి ఆశ్రమంలో పీఠాధిపతి రామాయణం మహేష్‌స్వామి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు జరిగాయి.



మనుబోలు: స్వామి దర్శనం కోసం కిక్కిరిసిన భక్తులు



పొదలకూరు: శివాలయ ప్రాంగణంలో బారులు తీరిన భక్తులు



పొదలకూరు: ఆలయ ప్రాంగణంలో ప్రమిదలు వెలిగిస్తున్న మహిళలు



కొడవలూరు: రావణ వాహనంపై ఉదయకళేశ్వరునికి చప్పర ఉత్సవం



ముత్తుకూరు: సిద్ధేశ్వరాలయంలో భక్తులు

కామాక్షితాయి ఆలయంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలో వెలిసిన మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి వెండి రథం వాహనంపై స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు. దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ఈఓ గిరికృష్ణ పర్యవేక్షించారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: వెండి రథంపై స్వామి, అమ్మవార్లు



ముత్తుకూరు : బ్రహ్మదేవిలో అన్నప్రసాద వితరణ



తోటపల్లిగూడూరు : కాటేపల్లి శివాలయంలో..



ఇందుకూరుపేట : గంగపట్నంలో కల్యాణోత్సవం



కొడవలూరు: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



కోవూరు: జలధార పరమేశ్వరునికి పూజలు

వంద ఆలయాల నిర్మాణమే లక్ష్యం



పార్వతీ పరమేశ్వరులకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి కాకాణి

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో టీటీడీ నిధుల ద్వారా వంద ఆలయాలు నిర్మించాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ–సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఇప్పటికే 70 ఆలయాలు మంజూరయ్యాయని వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మంత్రి కాకాణితో పాటు కుటుంబ సభ్యులు కృష్ణపట్నం గ్రామంలోని కామాక్షి సమేత మనుమ సిద్ధేశ్వరాలయానికి విచ్చేశారు. అభిషేకాలు చేయించి పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్థిక స్తోమత లేని ప్రాంతాల్లో టీటీడీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో ఆలయాల నిర్మాణం జరుగుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, కుటుంబ సభ్యులు వంటి సర్వేపల్లి ప్రజలకు మహాదేవుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. స్వామికి సంబంధించి బ్యాంకులో 35 కిలోల బంగారం ఉందని, దీంతో స్వామికి కవచం, అమ్మవారికి బంగారు చీర చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరామన్నారు. తొలుత ఈఓ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో కాకాణిని, ఆయన కుమార్తెను, నాయకులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పార్వతీ పరమేశ్వరులకు మంత్రి పట్టువస్త్రాలు సమర్పించారు. పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం

- రామచంద్రాపురంలో

ఎమ్మెల్యే ప్రసన్న ఎన్నికల ప్రచారం

కోవూరు : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయతీలో శుక్రవారం చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పాతూరు, కొత్తూరు, లక్ష్మీపురం, ప్రశాంతగిరి కాలనీ, వెంకటనారాయణపురం, పొన్నపూడి, బుసగాడిపాళెం, చంద్రశేఖరపురం, రవీంద్రపురం, రామచంద్రాపురం వరకు పాదయాత్ర దిగ్విజయంగా జరిగింది. ప్రతి గ్రామంలో ఉన్న ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రసన్న పూజలు చేశారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీపురం గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో రామచంద్రాపురం పంచాయతీకి రూ.32 కోట్లను వివిధ పథకాల ద్వారా అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నవీన్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి గీతమ్మ, బుచ్చి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి పులి శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ కె.శ్రీనివాసులు, గ్రామ కాపులు, పెద్దలు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

విడవలూరు: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన టీడీపీ నేత కూనింగారి నాగభూషణంతో కలిసి ఆ పార్టీకి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శీనయ్య, పార్టీ నేతలు నిరంజన్‌బాబురెడ్డి, రాధాకృష్ణయ్య, ఎంపీపీ కె.సౌందర్య, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, రాధయ్య పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్న

ఘనంగా మహిళా దినోత్సవం

పొదలకూరు : పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాలకు చెందిన మహిళలను వారి ఇళ్లకు వెళ్లి సన్మానించారు. పొదలకూరు మాజీ సర్పంచ్ గోను శ్యామలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, వార్డు సభ్యురాలు ఆకులూరు అనూరాధ, ఎ.ప్రసన్నలక్ష్మి, గుర్రం శైలజాను సత్కరించారు. కార్యక్రమంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎ.చెంచయ్య, సభ్యులు సుధాకర్, సురేంద్రబాబు, సురేష్, కామేశ్వరరావు, మధు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

తోటపల్లిగూడూరు : మహిళల సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర విత్తన ధ్రువీకరణ అథారిటీ సభ్యుడు కోటా శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వరిగొండ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కోటా అనూషమ్మను సన్మానించారు. సర్పంచ్ సుబ్బరత్నమ్మ, ఉప సర్పంచ్ జలదంకి హరికృష్ణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, పుష్పలత పాల్గొన్నారు.



బుచ్చి చైర్‌పర్సన్ సుప్రజను సన్మానిస్తున్న కమిషనర్

నగర పంచాయతీ కార్యాలయంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో పాటు మహిళా కౌన్సిలర్లు, పొదుపు మహిళలను సన్మానించారు.

వైభవంగా రావణసేవ

పొదలకూరు : పట్టణంలోని కామాక్షి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రావణసేవ నిర్వహించారు. ఉభయకర్తలుగా దేవాంగ సంఘం వారు వ్యవహరించారు.

నేడు చెముడుగుంటకు మంత్రి కాకాణి రాక

వెంకటాచలం : మండలంలోని చెముడుగుంట గ్రామానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం రానున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య శుక్రవారం తెలిపారు. స్థానికంగా ఉన్న బ్రిడ్స్ కల్యాణ మండలంలో సాయంత్రం నాలుగు గంటలకు వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం గుడ్లూరువారిపాళెం గ్రామానికి చేరుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలియజేశారు.